**Name of publication: Sakshi**

**Date: October 23, 2019**

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

- జిల్లా కలెక్టర్ సత్యనారాయణ





**చిలమత్తూరు: పాఠశాలలో విద్యార్థిని చదువుతుంటే గమనిస్తున్న కలెక్టర్, లేపాక్షి: పూజల్లో పాల్గొన్న కలెక్టర్, జలశక్తి అభియాన్ చైర్‌పర్సన్ చాంగ్సన్**

**చిలమత్తూరు:** ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చూడాలని కలెక్టర్ సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జలశక్తి అభియాన్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్‌ఎస్ చాంగ్సన్‌తో కలిసి చిలమత్తూరు మండలంలో పర్యటించారు. తొలుత స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పలు అంశాలపై విద్యార్థులను ఆరా తీశారు. హర్యానా రాష్ట్రానికి చెందిన సెహగల్ ఫౌండేషన్ చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సానుకూలధృక్పథాన్ని అలవాటు చేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. అధికారులు సమయపాలన పాటించాలని, ఎవరైనా ఇష్టారాజ్యంగా విధులకు హాజరువుతున్నట్లు తన దృష్టికి వస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు.

**భూగర్భజల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

భూగర్భజలాల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జలశక్తి అభియాన్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్‌ఎస్ చాంగ్సన్ అన్నారు. జిల్లా కలెక్టర్ సత్యనారాయణలుతో కలిసి స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆమె...ఎన్‌ఆర్‌జీఎస్, జలశక్తి అభియాన్ కింద ఏర్పాటు చేసిన పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ, భూగర్భజలాలు ప్రమాదకర స్థాయికి పడిపోయిన ప్రాంతాల్లో జలశక్తి అభియాన్ కార్యక్రమం కింద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలోని జిల్లాలోని 26 మండలాల్లో జలశక్తి అభియాన్ అమలు చేస్తున్నామన్నారు. ప్రజలందరూ నీటి సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం కోడూరు పంచాయతీలోని సుబ్బరావుపేట గ్రామం సమీపంలో సెహగల్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్‌డాం, చెరువుల్లోపూడికతీత పనులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని, ఉపాధి హామీ పనులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ బలరాం, ఎంపీడీఓ కె.సుధామణి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహన్, ఏపీఓ అమరావతి, ఎన్‌ఆర్‌జీఎస్ సిబ్బంది శ్రీదేవి, శివానంద్‌నాయక్, ఆయా శాఖాల అధికారులు పాల్గొన్నారు.

## వీరభద్రుని సేవలో కలెక్టర్

**లేపాక్షి:** లేపాక్షి వీరభద్రస్వామిని కలెక్టర్ సత్యనారాయణ దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలోనే ఉన్న దుర్గమ్మ ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం ఉదయం ఆయన జలశక్తి అభియాన్ చైర్‌పర్సన్ చాంగ్సన్‌తో కలిసి పర్యాటక కేంద్రమైన లేపాక్షిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం, అర్థ తరంగా ఆగిపోయిన కల్యాణ మంటపం, సీతమ్మ పాదం, విరుపణ్ణ కనుగుడ్లు రాయికి విసిరిన గుర్తులు, నాట్య మంటపం, గర్భగుడిలోని వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవారిని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆలయం చాలా అద్భుతంగా ఉందన్నారు. విజయనగరరాజుల కాలంలో నిర్మించిన ఆలయంలోని శిల్పాలు, చిత్రలేఖనాలు ఇప్పటికి చెక్కుచెదరకపోవడం అరుదైన విషయమన్నారు. అనంతరం ఆలయ ఈఓ నరసింహమూర్తి కలెక్టర్, జలశక్తి అభియాన్ చైర్‌పర్సన్ చాంగ్సన్‌లను శాలువాలతో సత్కరించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ బలరాం, ఏపీడీ శివానందనాయక్, ఎంఈఓ నాగరాజు, ఏపీఓ లక్ష్మీబాయి ఉన్నారు.

సాక్షి Wed, 23 October 2019
https://epaper.sakshi.com/c/44961035

## Course completion certificates awarded to students under 'Taruni Program'

Course completion certificates were awarded to the Taruni students of third batch in Ravalkole village of Medchal, Telangana. The Taruni (adolescent girl) Program imparts essential life skills such as leadership development, digital literacy, and governance and civic knowledge to girls to enable them to become active citizens.